ప్రజాశక్తి
www.prajasakti.com
మంగళవారం 2 జులై 2024
5
వైఎస్ఆర్



పింఛను డబ్బులు గల్లంతు..సచివాలయ ఉద్యోగి సస్పెన్షన్

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు: పట్టణంలోని 7వ వార్డులో పింఛను డబ్బులు గల్లంతయ్యాయి. దీంతో సంబంధిత వార్డు సచివాలయ ఉద్యోగి మురళీమోహన్‌ను కమిషనర్ రఘునాథరెడ్డి సస్పెండ్ చేశారు. వివరాలు.. 7వ వార్డులో సోమవారం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉంది. పంపిణీ కోసం రూ.4 లక్షల మొత్తాన్ని బైకుపై తీసుకెళ్తుండగా పాలిటెక్నిక్ కళాశాల వద్ద స్పృహతప్పి కింద పడిపోయాడు. లేచిచూసే సరికి బ్యాగుతో పాటు అందులో ఉన్న రూ.4లక్షలు కనిపించలేదు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి పోలీస్ అధికారులతో కలిసి విచారణ ఉద్యోగిని విచారించారు. అతను పొంతనలేని సమాధానాలు చెప్పారు. పైగా విధినిర్వహణలో బాధ్యతారహిత వ్యవహరించడంతో ఉద్యోగిని సస్పెండ్ చేశారు. 3వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పంపిణీకి అవసరమైన డబ్బులను సర్దుబాటు చేసి పింఛన్లు పంపిణీ చేసినట్లు 7వ వార్డు కౌన్సిలర్ తెలిపారు.

కొత్త నేర చట్టాల అమలును ఆపాలి

- భారత న్యాయవాదుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి - రాయచోటి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేరచట్టాలు ప్రజల హక్కులను హరించే విధంగా ఉన్నాయని వాటి అమలు తక్షణం ఆపివేయాలని భారత న్యాయవాదుల సంఘం వైఎస్ఆర్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ , రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. రెడ్డయ్య డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేరచట్టాలను జూలై 1 నుండి అమలు చేస్తున్న సందర్భంగా వారు పట్టణంలో అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా తీసుకొచ్చిన చట్టాలు ఏవైనప్పటికీ అప్పటివరకు ఉన్న చట్టాల కంటే మెరుగ్గా ఉండాలే తప్ప, ప్రస్తుతం తీసుకొచ్చిన కొత్త నేర చట్టాలు ప్రజల జీవించే హక్కును కాలరాసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ చట్టాలను అమలు తక్షణం ఆపేయాలని వారు డిమాండ్ చేశారు. 95 శాతం వరకు పాత సెక్షన్లను నంబర్లు మార్చడం ఐపిసి, సిఆర్‌పిసి, ఎవిడెన్స్ యాక్ట్‌లకు దేశ ప్రజలందరికీ సంబంధం లేని భాషలో పేర్లు పెట్టి గందరగోళపరిచే విధంగా ఉన్నాయని చెప్పారు. వీటిని అర్థం చేసుకోవడానికి మరో 20 సంవత్సరాలు పట్టే అవకాశం ఉందని అన్నారు. నిపుణులతో కానీ పార్లమెంటులో కానీ సరైన పద్ధతిలో చర్చించకుండానే చట్టాలను తయారు చేశారని వారన్నారు. ఇళ్ల స్థలాల కోసం మిగులు భూముల పంపకాల కోసం పోరాటం చేసేవారు, ప్రజల సమస్యలపై పోరాటమే నేరంగా పరిగణించబడుతుందని చెప్పారు. పోరాడే ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి యువజన తదితర సంఘాలు అందులో పనిచేసే కార్యకర్తలు నాయకులు నేరస్థులవుతారని వారికి బేడీలు వేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరుస్తారని ఈ చట్టం చెబుతోందని వారన్నారు. పోలీసు అధికారి ఇచ్చే ఆదేశాలను వినకపోతే 24 గంటలు నిర్బంధించవచ్చునని, అనుమానం మీద పోలీసులు 24 గంటల పాటు పౌరులను నిర్బంధించవచ్చునని ఈ చట్టం చెబుతోందని ఇది ప్రస్తుతం ఉన్న చట్టాలకు విరుద్ధమని పేర్కొన్నారు. 33 రకాల నేరాలకు కొత్తగా తీసుకొచ్చిన నేర చట్టంలో జైలు శిక్షలను పెంచారని తెలిపారు. నేరాన్ని బట్టి శిక్షను ఖరారు చేసే న్యాయవ్యవస్థ విచక్షణ అధికారాన్ని కొత్త నేర చట్టం తొలగించిందని దీన్నిబట్టి న్యాయవ్యవస్థపై అధిపత్యాన్ని చలాయించడం కోసమేనని ఈ చట్టాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. బ్రిటిష్ కాలంలో దేశద్రోహం కింద నమోదు చేసే సెక్షన్ 120-ఎ రాజ్యాంగ విరుద్ధమని ఈ సెక్షన్ పై సుప్రీంకోర్టు స్టే విధించినప్పటికీ నూతన నేర చట్టంలో సెక్షన్ 150గా ముందుకు తీసుకొచ్చి దీనికి మరింత పదును పెట్టి ప్రజల హక్కుల హరించే విధంగా చేశారని విమర్శించారు. సత్వర న్యాయం కోసం కొత్త నేర చట్టాలను రూపొందించామని కేంద్రం చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. దేశంలో ఇప్పటివరకు ఐదు కోట్ల వరకు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ కేసులు పరిష్కారం చేయాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పటికంటే పది రెట్లు పెంచి మండల స్థాయి వరకు న్యాయస్థానాలు విస్తరించాలని, అప్పుడే సత్వర న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి చట్టాలతో మనం నాగరిక సమాజాన్ని కోరుకుంటున్నామా, ఆటవిక సమాజాన్ని కోరుకుంటున్నామా అనే అనుమానం కలుగుతోందని అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త నేర చట్టంలో ఇంకా చాలానే హక్కులను హరించే విధంగా ఉన్నాయని వీటిని అమలు చేయడం తక్షణం ఆపకపోతే రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరు కూడా దేశవ్యాప్త ఆందోళన ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి డి. నాగముని, సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ రాజు, ఆనంద్ కుమార్, ధనుంజ య్ కుమార్, కృష్ణయ్య, హెూమాయోన్ బాషా, ప్రజా సంఘాల నాయకులు రామాంజనేయులు, అక్బర్ అలీ, పామయ్య పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

మున్సిపల్ కార్మికులకు వ్యక్తిగత రుణాలివ్వాలి

- ఎస్‌బిఐ ఆర్ఓ కార్యాలయం ఎదుట ఆందోళన

ప్రజాశక్తి- కడప అర్బన్

మున్సిపల్ సిబ్బందికి వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్‌బిఐ ఆర్ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర అధ్యక్షులు సుంకర రవి 20 తరాల పైబడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్‌లో మున్సిపల్ కార్మిక, సిబ్బంది కలిపి 2000 మంది జీతాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ స్థాయి నుంచి నగరపాలక సంస్థ వరకు ట్రెజరీ సంబంధిత లావాదేవీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఒకటిన్నరేళ్లుగా వ్యక్తిగత రుణాల కోసం మున్సిపల్ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఏదైనా అత్యవసర పరిస్థితులలో కానీ, శుభకార్యం విషయం కానీ డబ్బు అవసరమైనప్పుడు స్థానిక ఆసాముల వద్ద వడ్డీకి తీసుకోవాల్సి దుస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో ఈ సమస్యకు ఒక పరిష్కారం చూపకుంటే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కంచుపాటి తిరుపాల్, శ్రీధర్ బాబు, సుంకర కిరణ్ కుమార్, నాగరాజు, ధరణి, బుజ్జి, ఇత్తడి ప్రకాష్, కార్మికులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కడప అర్బన్

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట మేరకు నిలబెట్టుకుంటూ పెరిగిన పింఛన్ మొత్తంతో పాటు మూడు నెలల బకాయిలు పండుగ వాతావరణంలో పంపిణీ చేశారని కడప ఎమ్మెల్యే మాధవి తెలిపారు. సోమవారం తెల్లవారుజాము నుంచే ప్రారంభమైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి 49. డివిజన్ అలంకాన్ పల్లె, గోకుల్ లాడ్జ్, బికెఎం స్ట్రీట్, ప్రాంతాలలో పాల్గొని స్వయంగా లబ్ధిదారులకు పింఛన్ల మొత్తాన్ని పంపిణీ చేశారు. వృద్ధులైన పలువురు పింఛన్‌దారులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో చెప్పినట్లు పింఛన్ మొత్తం రూ.4 వేలకు పెంచడమే కాకుండా ఏప్రిల్, మే, జూన్ కు సంబంధించి మొత్తం రూ.7 వేలు సిఎం చంద్రబాబు ఆదేశంతో సచివాలయ సిబ్బంది సహకారంతో లబ్ధిదారులకు అందించామన్నారు. పింఛన్ల అనేది టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు మానస పుత్రిక అన్నారు. కడప ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి తోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **కలసపాడు** :మండలంలోని గంగాయపల్లి, చెన్నుపల్లి, హృదయపేట, లింగారెడ్డిపల్లి గ్రామాల్లో వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు, వింతతువులకు టిడిపి బద్వేల్ ఇన్‌ఛార్జి రితిష్‌రెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సాధన కారి రంతు, టిడిపి నాయకులు వెంకట్రామిరెడ్డి, ముట్టి చెన్నయ్య, చంద్రశేఖర్, ఓబులేష్, వీరారెడ్డి, రసూల్, పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **కాశినాయన :** మండల పరిధిలోని గంగనపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకుడు హోండా రవీంద్రా రెడ్డి చేతుల మీదుగా అర్హులకు పింఛన్లు పంపిణీ చేశారు. **చెన్నూరు :** సోమవారం ఉదయం ఆరు గంటలకే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు, ఒంటరి మహిళలకు పింఛన్లు పంపిణీ చేశారు. చెన్నూరులోని భవాని నగర్, శ్రీరామ్నగర్,లక్ష్మీ నగర్, కొత్త గాంధీనగర్, ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కల్లూరి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుమ్మల మల్లికార్జునరెడ్డి, శివరెడ్డి, కుందేటి లడ్డు బాబు. చెన్నూరు తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ ఇన్‌ఛార్జి జడ లక్ష్మీనారాయణ. అత్తికారి విశ్వం, చెన్నూరు మండలం చెన్నూరు మండల ఐటిడిపి ఛాంపియన్ యామాల మణికంఠ, వేల్పుల సుబ్రహ్మణ్యం. అల్లాడు రాజశేఖర్ రెడ్డిపాల్గొన్నారు. **కడప :** కడప నియోజకవర్గంలోని 48 డివిజన్‌లో పెన్షన్లను తొగట వీర క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు మడక చక్రధర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **గోపవరం :** బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో గోపవరం మండలంలోని భూమిరెడ్డిపల్లి, సంఘసముద్రం, గోపవరం, బేతాయపల్లె, రాసాయిపేటలలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, జడ్‌పిటిసి కలువాయి జయరామిరెడ్డి వైఎస్ ఎంపిపి రామ్మోహన్‌రెడ్డి, కాల్వపల్లి సర్పంచ్ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, భూమిరెడ్డి పల్లె బివి రమణారెడ్డి, గోపవరం రామసుబ్బారెడ్డి సంటయ్య పాల్గొన్నారు. **వల్లూరు :** మండల కేంద్రంలోని పెద్దపుత్తా గ్రామంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి సోమవారం అవ్వ తాతలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువ నాయకులు లక్ష్మిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు ఎల్. నాగేశ్వర్ రెడ్డి, మండల నాయకులు టి.రాఘవరెడ్డి, టి.శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెల్లవారుజామున పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవి

ఎల్ఐసిలో నూతన నియామకాలు తక్షణం చేపట్టాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎల్ఐసిలో దేశవ్యాప్తంగా 2,700 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని భారం ఉందని, పాలసీ సేవల్ని మరింత సంతృప్తికర స్థాయిలో అందించేందుకు నూతన నియామకాల అవసరం ఉందని ఒకవైపు అంగీకరిస్తూనే, ఇంతవరకు యాజమాన్యం ఆ దిశలో అడుగులు వేయకపోవడం బాధాకరమని వాపోయారు. అధికారుల స్థాయిలో క్రమం తప్పకుండా రిక్రూట్మెంట్ జరుగుతోందని గుర్తు చేశారు. 3,4 తరగతుల సిబ్బంది నియామకాల్లో ఈ నిర్లిప్తత, వివక్షత దేనికని ప్రశ్నించారు. 80 శాతం సిబ్బంది సభ్యులుగా ఉన్న తమ యూనియన్ 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్' తక్షణం అధికారిక గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీనియర్ డివిజనల్ మేనేజర్ రవికుమార్‌కు మెమొరాండం సమర్పించామని, ఎల్ఐసి చైర్ పర్సన్‌కు కూడా పంపుతున్నట్లు రఘునాథరెడ్డి వెల్లడించారు. అంతకుముందు యూనియన్ 74వ ఆవిర్భావదినోత్సవాల్లో భాగంగా డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ సంఘం పతాకావిష్కరణ చేశారు. ఆఫీస్ సేవల విభాగం మేనేజర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. మహిళా కన్వీనర్ అమీనా పర్వీన్ ప్రతిజ్ఞా పాలన చేయించారు. కార్యక్రమాల్లో యూనియన్ నాయకులు అక్బర్ బాషా, సుధీకర్, శంకర్ రావు, వారిజాతమ్మ, రాజు, అయ్యవారు రెడ్డి, నజీర్, కుమార్, లీలాలక్ష్మి, జయచంద్ర, అప్పయ్య పాల్గొన్నారు.



నిరసననుద్దేశించి మాట్లాడుతున్న రఘునాథరెడ్డి

ఆర్‌టిసి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లాలోని కడప, జమ్మలమడుగు ఆర్‌డిసి డిపోలలో పనిచేస్తున్న స్వీపర్లకు ఇస్తున్న వేతనాలలో కోత విధిస్తున్న విక్టరి అసోసియేషన్ ప్రొప్రైటర్, కాంట్రాక్టర్ వాసుదేవ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ స్వీపర్లకు రూ.11,202 వేతనం ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.9,100 ఇచ్చి దోచుకోవడమే కాకుండా, తిరిగి రూ.3వేలు వెనక్కి తీసుకుంటున్నారని విమర్శించారు. ఇఎస్ఐ, పిఎఫ్ సక్రమంగా కట్టడం లేదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్‌గా చేరినప్పటి నుంచి ఇలాగే చేస్తున్నారని విమర్శించారు. కడపలో బస్సులను క్లీన్ చేస్తున్న కార్మికులకు కేవలం రూ. 6వేలు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. వెంటనే విచారణ చేపట్టి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని అతని కాంట్రాక్టు రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి

ప్రజాశక్తి-కడప అర్బన్ : విద్యారంగాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహ, జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. వలరాజు విమర్శించారు. సోమవారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట విద్యార్థులతో కలిసి బంద్ వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 4న దేశవ్యాప్త బంద్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని చెప్పారు. అందులో భాగంగానే కేంద్రం, రాష్ట్రం విద్యా హక్కులను కాలరాస్తూ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. ఎన్‌టిఎ లాంటి సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రాసి నష్టపోయిన విద్యార్థులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. నీట్ పరీక్ష రద్దుపై నైతికంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులపై కేసులు సరైంది కాదని తెలిపారు. పాఠశాలలు మూసివేతలను ఆపాలని, పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న పరీక్షల్లో నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఫెలోషిప్‌లనుపెంచాలని, విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేంద్రప్రసాద్, జిల్లా అధ్యక్షులు రాహుల్, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అకిరానంద్, శివతేజ, రాజశేఖర్ పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

ప్రజాశక్తి- కడప అర్బన్ : విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని జఫన్య గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్ చైర్మన్, టిడిపి నాయకులు పందిటి డేవిడ్ కొనియాడారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పెన్షన్ ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి రూ.4000 చేశారని తెలిపారు. గడిచిన మూడు నెలలు కలిపి రూ.7000 అవ్వ, తాతలకు, విభిన్న ప్రతిభావంతులకు ఇస్తూ భరోసాగా నిలిచారని అన్నారు. కడప నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి రెడ్డి పెన్షన్ పథకాన్ని ప్రజలకు అందించేందుకు ఉదయం 5 గంటల నుంచి ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. ఆమె పరిపాలనతో కడప నగరం మరింత అభివృద్ధి దిశగా నడిచే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో కూడు, గూడు, బట్ట, అని నినాదాన్ని రాష్ట్రంలో అమలు చేసిన మహా నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.



వైద్యులు నిత్య విద్యార్థిగా ఉండాలి



వైద్యులను సన్మానిస్తున్న లయన్ చిన్నపరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

నేటి వైద్యులు నిత్య విద్యార్థిగా ఉంటూ వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్రనాథ్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి స్థానిక మానస సమావేశ మందిరంలో సంస్థ సభ్యులైన వైద్యులందరినీ ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా చికిత్స రంగంలో ఎన్నో మార్పులు, ఆధునిక పోకడలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. గౌరవ అతిథి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాష మాట్లాడుతూ తనకు వైద్య వృత్తిపై ఉన్న మక్కువే తన కుటుంబంలో ఇద్దరిని డాక్టర్లుగా తీర్చిదిద్దామన్నారు. లయన్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ తమ సంస్థలో ఎక్కువ మంది వైద్యులు ఉండడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రాణదాతలైన వైద్యులను సత్కరించుకోవడం బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం సీనియర్, శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ పుత్తా బాలిరెడ్డి, హోమియో వైద్యులు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, ఆర్థో వైద్య నిపుణులు డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి, న్యూరో నిపుణులు డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, సంప్రదాయ వైద్యులు డాక్టర్ యదుభూషణరావు, మానసిక వ్యాధుల నిపుణులు డాక్టర్ అశోక్‌కుమార్, వైవీయూ పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఎన్.ఈశ్వర్‌రెడ్డి మాట్లాడారు. సందర్భంగా దాదాప 15 మంది వైద్యులను ఇంటాక్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఇంటాక్ కో కన్వీనర్ పి.వి. సుబ్బారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలలో..

ప్రజాశక్తి - కడప సిటీ

కడప నగర శివారులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆవరణంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా కలశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సురేఖ హాజరయ్యారు. వైద్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెల్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనుషుల ప్రాణాలను కాపాడగలిగేది వైద్యులేనన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ మనోజ్, ఫోరెన్సిక్ విభాగం డాక్టర్లు, అనాటమి విభాగం డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య కళాశాలలో డాక్టర్‌డే వేడుకలు చేసుకుంటున్న ప్రిన్సిపల్ ఎ. సురేఖ, వైద్య విద్యార్థులు

15 సూత్రాలను పక్కాగా అమలు చేయాలి

ప్రజాశక్తి- కడప అర్బన్ : ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ కోరారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ విజయరామరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ జిల్లాలో, నగరంలో 30శాతం కంటే ఎక్కువ మంది మైనార్టీలు నివసిస్తున్నారని చెప్పారు. మైనార్టీల జనాభా 25 శాతం కంటే ఎక్కువ ఉన్నచోట పోలీస్ స్టేషన్ హౌస్ అధికారిగా మైనార్టీ వర్గాలకు చెందిన వారు ఉండాలనే నిబంధనలు ఉన్నాయని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనార్టీ వర్గానికి చెందిన అధికారిని నియమించాలని కోరారు. దీనివల్ల మైనార్టీలో భద్రత, బాధ్యత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

తైవాన్ టెక్లో పరిశోధనకు వైవీయూ సహ ఆచార్యులు ఎంపిక

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగానికి చెందిన సహ ఆచార్యులు డాక్టర్ ఎల్. సుబ్రమణ్యం శర్మను తైవాన్ దేశంలో నెలరోజుల పాటు పరిశోధనలు చేసేందుకు ఆహ్వానం పంపింది. తైవాన్ దేశంలోని ప్రతిష్టాత్మకమైన తైవాన్ టెక్, తైపేలో ఉంటూ ' విద్యుత్ రసాయన శక్తిని ఉపయోగించి విద్యుత్ శక్తి తయారు చేయడంలో వినియోగించే ఫ్యూయల్ సెల్ పై పరిశోధన' చేస్తారు. తైవాన్ టెక్, కెమికల్ ఇంజినీరింగ్ ఆచార్యులు బింగ్-జో- హ్వాంగ్ ఆధ్వర్యంలో పరిశోధనలు చేయనున్నారు. డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ తైవాన్‌కు వెళుతున్న సందర్భంగా పలువురు అధ్యాపకులు ఆయన్ను అభినందించారు.

వైవీయూ పీజీ సెమిస్టర్ పరీక్షలు తనిఖీ

ప్రజాశక్తి కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెమిస్టర్ పరీక్షలను ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్. ఈశ్వర్ రెడ్డితో కలసి తనిఖీ చేశారు. వైవీయూ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పరీక్షలు గత నెల 28వ తేదీ నుంచి నిర్వహిస్తున్నారు. పలువురు విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. నిర్వహణలో ఇబ్బందుల గురించి ఆరా తీశారు. కట్టుదిట్టంగా నిర్వహించాలని పరీక్షల అధికారులకు సూచించారు. ఇదే సందర్భంలో సోమవారం నుంచి మొదలైన న్యాయవిద్య సెమిస్టర్ పరీక్షలను ప్రొఫెసర్ ఈశ్వర్ రెడ్డి తనిఖీ చేశారు.

సర్వర్ పనిచేయక 3 గంటలు ఆగిన పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - ముద్దనూరు

వైఎస్ఆర్ జిల్లా ముద్దనూరు మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సర్వర్ (సాంకేతిక లోపం)సరిగ్గా పని చేయని కారణంగా సచివాలయం ఉద్యోగులు పింఛన్లు ఆలస్యంగా పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు సర్వర్ పనిచేయలేదు. మూడు గంటల వరకు సర్వర్ పనిచేయకపోవడంతో ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీలోని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు సచివాలయం వద్దకు వచ్చారు. పింఛన్లు ఇంటి వద్దకు వచ్చి పంపిణీ చేస్తారని పంచాయతీ సిబ్బంది చెప్పడంతో వెళ్లి పోయారు.

చట్టాల పట్ల అవగాహన అవసరం

- జడ్జి ఎస్. బాబాఫక్రుద్దీన్

ప్రజాశక్తి - కడప

మారిన చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. సోమవారం కడప కేంద్ర కారాగారంలో భారతీయ నూతన న్యాయ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ భారతీయ న్యాయ సన్నిహిత -2023, భారతీయ నాగరిక సురక్ష సంహిత -2023 , భారతీయ సాక్ష్య అధీనియం తదితర నూతన చట్టాలను వివరించారు. న్యాయవాది డి. సాయి వంశీకృష్ణ మాట్లాడుతూ చట్టాలను గౌరవించడం మన అందరి బాధ్యత అని అన్నారు. .అనంతరం జడ్జి పురుషుల కేంద్రకారాగారం, లీగల్ ఎయిడ్ క్లినిక్ఃను సందర్శించారు. న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, న్యాయ సహాయం రక్షణ సలహా వ్యవస్థ, పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలియజేశారు. మానసిక వ్యాధిగ్రస్తులైన ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడూ తగు జాగ్రత్త వహించాలన్నారు. ఖైదీల ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారిని సంప్రదించాలని చెప్పారు. కార్యక్రమంలో జైలు అధికారులు, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు. **పాన్ ఇండియా ప్రచారం..** పురుషుల కేంద్ర కారాగారంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ పాన్ ఇండియా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. యువతను పునరుద్ధరించడం, జైళ్లలో ఉన్న బాలనేరస్థులను గుర్తించడం, న్యాయ సహాయం అందించడం కోసం పాన్ ఇండియా ప్రచారం -2024" నిర్వహిస్తున్నట్లు అన్నారు. కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, రాజంపేట, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల, కమలాపురం జై లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ వి .విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, డిఆర్ఒ, ఐసిడిఎస్, పీడీ ఆనంద్‌నాయక్, శ్రీలక్ష్మి, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచిస్తూ అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.



డాక్టర్స్ డే స్పెషల్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సురేఖ, ప్రజాశక్తి సిబ్బంది

రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - చాపాడు

ఉపాధి హామీ కూలీలకు వంద రోజుల పని, రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సూచించారు. మండల పరిధిలోని ఉపాధి హామీ చట్టం ఫీల్డ్ అసిస్టెంట్లు సోమవారం ఎమ్మెల్యేను కలిశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఎమ్మెల్యేను సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు మనోహర్‌రెడ్డి, శివశంకర్ రెడ్డి, జయరాజు, శ్రీనివాసులురెడ్డి, వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, పుల్లయ్య, సుబ్బారెడ్డి, జివి సుబ్బయ్య పాల్గొన్నారు.

జగన్, రాచమల్లు పాపాలే మాకు పట్టం కట్టాయ్

టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేసిన పాపాలే ప్రజలు మంచి తీర్పునిచ్చి టిడిపికి పట్టం కట్టారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు రాసున్న 6 నెలల నుంచి ఏడాది వరకు అధికార ప్రభుత్వాన్ని, యంత్రాంగాన్ని ప్రశ్నించనని చెప్పారన్నారు. నెల దాటక ముందే అధికారం కోల్పోయిన రాచమల్లు విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. బాబు పరిపాలన మీద ప్రజలకు నమ్మకం ఉందన్నారు. అందుకే ఎన్నడూలేని మెజారిటీ ఇచ్చారన్నారు. వాలంటీర్ల కడుపు కొట్టింది మీరేనని.. వారిని కార్యకర్తలుగా మార్చుకున్నారన్నారు. ప్రొద్దుటూరులో వివిధ రకాల పెన్షన్‌దారులకు రూ.23 కోట్ల 12 వేల లబ్ధిదారులకు పంచుతున్నామన్నారు. వైసిపి నాయకులు కొద్దిరోజులు ఓపికతో ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాపరిపాలన ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కామిశెట్టి బాబు, మాజీ టిడిపి పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ పుల్లయ్య పాల్గొన్నారు.

నందం సుబ్బయ్య హత్య కేసును సిబిఐకి ఇవ్వాలని లోకేష్‌ను కోరాం

టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

నందం సుబ్బయ్య హత్య కేసును సిబిఐ అప్పగించాలని టిడిపి జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ బాబును కోరామని టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తన నివాసంలో నందం సుబ్బయ్య భార్య, తల్లితో కలిసి విలేకరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి వల్ల టిడిపి నాయకుడు నందం సుబ్బయ్య చంపబడ్డాన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రాచమల్లు, ఆయన బావమరిది బంగారురెడ్డి, ఆర్ని కిరణ్‌కుమార్‌రెడ్డి అరాచకాలను నందం సుబ్బయ్య ఎప్పటికప్పుడు బయటపెడుతున్నాడని అతి కిరాతకంగా మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కార్మికులు, వైసిపి నాయకులు, సామాన్య ప్రజలు ఉండగా హత్య చేశారన్నారు. నందం సుబ్బయ్య కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని, ఈ కేసును సిబిఐకి అప్పగించాలని మంత్రి నారా లోకేష్ బాబును కోరామని, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. నందం సుబ్బయ్య కుటుంబానికి న్యాయం జరిగేవరకు లోకేష్ ఆధ్వర్యంలో ముందుకుపోతామన్నారు.

ఇకెవైసికి నిర్దిష్టమైన గడువు లేదు

ప్రజాశక్తి - చాపాడు

మండల కేంద్రమైన చాపాడు దీపీ ఇండియన్ గ్యాస్ ఆవరణలో సోమవారం గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ ఏజెన్సీ అధినేత చాపాటి రామసుధాకర్‌రెడ్డి భద్రత సూచనలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకెవైసికి నిర్దిష్టమైన గడువు కేంద్ర ప్రభుత్వంగానీ, ఆయిల్ కంపెనీలు, రాష్ట్ర ప్రభుత్వంగానీ ఇంతవరకు విధించలేదన్నారు. రేపోమాపో గడువు ముగుస్తుందని వినియోగదారులందరూ తమ పనులు మానుకొని రావాల్సిన అవసరం లేదన్నారు. ఇంతవరకు తమ ఏజెన్సీలో 37శాతం మంది వినియోగదారులు ఇకెవైసి నమోదు చేసుకున్నారని తెలిపారు. గ్యాస్ స్టవ్ ఎల్లప్పుడూ సిలిండర్ కన్నా ఎత్తులో ఉంచాలన్నారు. వంటగదిలో బాగా గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు.

కొత్త చట్టాలపై పోలీసు సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పోలీస్ శాఖలో కొత్త చట్టాలపై సిబ్బందికి సోమవారం అర్బన్ పోలీస్‌స్టేషన్లో డి.ఎస్.పి వినోద్ కుమార్, సిఐ మల్లేశ్వర ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 1 నుండి ఐపిసి స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్), సీఆర్‌పీసీ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో భారతీయ సాక్ష్య అధినియం (బిఎస్ఎ) అమలులోకి వచ్చినట్లు తెలిపారు.

బడి ఈడు పిల్లలు పాఠశాలలో ఉండేలా చూడాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

బడి ఈడు పిల్లలు పాఠశాలలో ఉండేలా చూడాలని మండల వైద్యాధికారులు నాగేశ్వర నాయక్, సుబ్బారావు కోరారు. కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యప్రవేశం కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచాలన్నారు. ఇందుకు తల్లిదండ్రుల సహకారం తీసుకుని డ్రాప్ అవుట్స్ తగ్గించాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు నాగ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకలు వితరణ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రామేశ్వరం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం పలకలు వితరణ చేశారు. ఎంఇఒ శోభారాణి, జెవివి గౌరవసలహాదారు మురికిపాటి సూర్యనారాయణరెడ్డి సేవాట్రస్ట్ చైర్మన్ మురికిపాటి సూర్యనారాయణరెడ్డి పలకలు వితరణ చేశారు. అనంతరం అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి తవ్వా సురేష్, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

24లోగా ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - చక్రాయపేట

2024–2025 విద్యా సంవత్సరానికిగాను చక్రాయపేట ప్రభుత్వ ఐటిఐలో రెండవ విడత ప్రవేశాలకు ఈ 24వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ రాధాకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలంటే (ఐటిఐ.ఎపి.జిఒవి.ఐఎన్) ద్వారా పంపాలన్నారు. పదవ తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతోపాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలతో ఐటిఐని సంప్రదించాలని సూచించారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

కలుషిత ఆహారంతో విద్యార్థినులకు అస్వస్థత

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు కలుషిత ఆహారం వల్ల సోమవారం దాదాపు పదిమంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. వీరిని కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. దీనిపై మండల విద్యాశాఖాధికారుల వివరణ కోరేందుకు ప్రయత్నించగా వారు అందుబాటులోకి రాలేదు. పాఠశాలలో అపరిశుభ్రత నెలకొన్న కారణంగానే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

క్రైం కార్నర్


గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారిమఠం నుండి మైదుకూరుకు వెళ్లే దారిలో ఈశ్వరమ్మ గుడి నుండి ఒక కిలోమీటరు దూరంలో రోడ్డుకు కుడివైపున 50 మీటర్ల దూరంలో బండలవ అడవిలో గుర్తుతెలియని మగ మృతదేహం లభ్యమైందని ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. అతని వయసు 40నుంచి 45ఏళ్లు ఉండవచ్చన్నారు. ముఖం పూర్తిగా కనిపించలేదన్నారు. ముఖం నుంచి కడుపు వరకు కాలినట్లు ఉందన్నారు. సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం

గత ప్రభుత్వం మాదిరి కక్ష సాధింపు చర్యలు ఉండవు : టిడిపి నేతలు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ, బీటెక్ రవి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధే సిఎం చంద్రబాబు ధ్యేయమని టిడిపి జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక బియస్ రెడ్డి నివాసంలో సోమవారం వారు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంతో ఒక పండగ వాతావరణం నెలకొందన్నారు. 2024లో ఎన్‌డిఎ కూటమి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు గత మూడునెలలకు వెయ్యి చొప్పున నెలకు రూ.4000 ప్రకారం మొత్తం రూ.7000 సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారన్నారు. సుపరిపాలన అందిస్తూ రాష్ట్రంలో సంపద సృష్టించడమే లక్ష్యంగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో పేదవారు, అన్ని వర్గాల ప్రజలు పెరిగిన ధరలకు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ముఖ్యంగా పులివెందులలో సుందరీకరణ తప్ప, ఇక్కడ ఏమీ అభివృద్ధి జరగలేదన్నారు. తాము మంచి చేసి పులివెందుల ప్రజల మన్ననలు పొందుతామని తెలిపారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండవని వారు పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలోనే 2024 ఎన్నికల్లో 175 సీట్లకు 164 కూటమి సాధించడంతో జగన్‌కు మతి భ్రమించిపోయిందన్నారు. ఇవిఎంలపై విమర్శ చేస్తున్నారని తెలిపారు. పులివెందుల అభివద్ధికి సంబంధించి సిఎంతో మాట్లాడి ముందుకు తీసుకు వెళ్తామన్నారు. ముందుగా పట్టణంలోని జెండామాన్ వీధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారధి రెడ్డి, నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, మాబాషా, నల్లగారి భాస్కర్‌రెడ్డి, హక్కులుగారి విజయ్ కుమార్‌రెడ్డి, వేముల మండలం మైసూరం రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, పటాల శీను, రహంతుల్లా, జనసేన నాయకులు ఆలూరు ముని, జగదీష్ బాబు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక అగ్రహారంలో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, మాజీ మంత్రి డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో చెప్పిన హామీ మేరకు రూ.7000 లబ్ధిదారులకు అందజేశామన్నారు. మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు చాలా దూరదృష్టిగల గొప్ప నాయకుడని, ఆయన హయాంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆప్కో మాజీ చైర్మన్ గుజ్జల శీను, టిడిపి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, టిడిపి శ్రేణులు, డిఎల్ వర్గానికి చెందిన నాయకులు పాల్గొన్నారు. మిడుతూరు పంచాయతీలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేపట్టారు. నాయకులు ఇట్టెం శ్రీరాముల యాదవ్, వెన్నుపూస ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు. చెన్నముక్కపల్లె పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. టిడిపి నాయకులు నరసింహులు యాదవ్, బాల కొండారెడ్డి లబ్ధిదారులకు నగదును అందజేశారు. **దువ్వూరు :** పార్టీలకతీతంగా అర్హత ఉన్న వాళ్లకే పెన్షన్ పంపిణీ చేస్తామని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. మండలంలో 7,470 లబ్ధిదారులకు నాలుగు కోట్ల 96 లక్షల రూపాయలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి కార్యక్రమం పెన్షన్ పంపిణీ కార్యక్రమం కావడం చాలా ఆనందాన్నిచ్చిందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో సుగుణశ్రీ, మండల అధ్యక్షులు గోరెడ్డి రమణారెడ్డి, మండల నాయకులు పాపినేని రాంబాబు, పాశం లక్ష్మీ నరసయ్య, కారపురెడ్డి సంజీవరెడ్డి, ఈపూరి సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు. **చాపాడు :** పార్టీలకతీతంగా అర్హతగల ప్రతి ఒక్కరికి పెన్షన్ అందాలని, అనర్హులు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అధికారులకు సూచించారు. అన్నవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ డబ్బు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రహంతుల్లయ్య, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, సర్పంచ్ పీరయ్య, టిఓపల్లె ఉప సర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు లోకేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనువాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ చేపట్టారు. అయ్యవారిపల్లిలో టిడిపి జిల్లా ప్రచార కార్యదర్శి పి.మునిశేఖర్ రెడ్డి, నాగులపల్లిలో ప్రభాకర్ రెడ్డి, అల్లాడుపల్లెలో నారాయణ యాదవ్, వీరారెడ్డి, పెద్ద గురువలూరులో పాలగిరి వేమారెడ్డి, సర్పంచ్ రాజేశ్‌రెడ్డి, బద్రిపల్లిలో మాజీ జడ్పిటిసి మేకల బాబు, సర్పంచ్ గుత్తి మల్లేశ్వరి, నారాయణ యాదవ్, మేకల సుదర్శన్, మెడ్రాయపల్లిలో మాజీ టిడిపి మండల శాఖ అధ్యక్షుడు వైవి సుబ్బారెడ్డి, నాయకులు పాల్గొన్నారు. **పెద్దముడియం :** కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పెన్షన్ కార్యక్రమాన్ని అధికారులు ఉదయం 6 గంటల నుండే ప్రారంభించారు. ఎంపీడీవో లక్ష్మి నరసింహ ఉదయాన్నే మండలంలోని భీమగుండం గ్రామాన్ని చేరుకొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** చెప్పిన మాట ప్రకారం సామాజిక పింఛన్‌ను రూ.3వేల నుంచి రూ.4 వేలకు పెంచి ఇచ్చామని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తెలిపారు. ఏప్రిల్ నుంచే పెంచిన వెయ్యి రూపాయలను కలిపి మొత్తం రూ.7 వేలు ఇళ్ల వద్దనే పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఎల్లటూరు సాంబశివారెడ్డి, ఎస్.ఆర్ శ్రీనువాసుల రెడ్డి, పోలిరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు సన్నపూరి శ్రీను, పట్టాభి, జయరాములు, బిబిఎన్ రెడ్డి, బాలగౌడ్, నాయకులు పాల్గొన్నారు. **వేంపల్లె :** ప్రభుత్వం పంపిణీ చేసే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ కార్యక్రమం వేంపల్లెలో పండుగలా జరిగింది. టిడిపి నాయకులు సమక్షంలో సచివాలయ సిబ్బంది పంపిణీ చేశారు. పలుచోట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. వేంపల్లెలోని పియాతోట వీధిలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, జయరామిరెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, ఎంపిడిఒ సంపతి దివిజా, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి ఫింఛన్లు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేపట్టారు. చింతలమడుగుపల్లెలో పివి రమణ, సంటెన్న, శేఖర్, రాజీవ్ నగర్ కాలనీ వెల్డింగ్ బాషా, వేమా కుమార్, మహమ్మద్, డాక్టర్ కరీముల్లా, ఫయాజ్, రజనీకాంత్‌రెడ్డితోపాటు పలువురు టిడిపి నాయకులు ఫింఛన్లు పంపిణీలో పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** జమ్మలమడుగు పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం ఉదయం నుంచే పింఛన్లు పంపిణీ ముమ్మరంగా చేపట్టారు. ముందుగా ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి దేవగుడి గ్రామంలో తర్వాత పట్టణంలోని కన్నెలూరులో పంపిణీ చేశారు. మున్సిపాలిటీ వార్డుల వారీగా టిడిపి, బిజెపి నాయకులతోపాటు కౌన్సిలర్లు పంపిణీ చేశారు. పి.బొమ్మేపల్లి సచివాలయ సెక్రటరీ గురుమహేంద్ర రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ చౌడయ్య, ఏఎన్ఎం సువార్తమ్మ, సర్పంచ్ రామనాథరెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి, సూర్య నారాయణరెడ్డి, గండికోటలో సర్పంచ్ కామాటి గురుఈశ్వర్, కొట్టాల పల్లెలో చలపతి, కృష్ణతేజ, బి.ఆర్ కొట్టాలలో పెద్దిరెడ్డి, అంబవరం పంచాయితీలో రామయ్య, హనుమంతు నాయక్, సచివాలయం సిబ్బంది పంపిణీ చేశారు. ఇంకా ఎవరికైనా ఇవ్వాల్సి ఉంటే మంగళవారం పంపిణీ చేయనున్నారు. ఆర్డీఓ శ్రీనివాసులు, మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, చైర్ పర్సన్ శివమ్మ, గూడెంచెర్వులో గుడ్ల సురేష్‌కుమార్, బాలు, జాంబపురం రమణారెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామి రెడ్డి పాల్గొన్నారు. **మైదుకూరు :** గాంధీనగర్‌లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పెన్షన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, టిడిపి నాయకులు. కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** సార్వత్రిక ఎన్నికల ముందు చెప్పిన విధంగా పెన్షన్ పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు సీఎం చంద్రబాబు అని పులివెందుల నియోజవర్గ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) పేర్కొన్నారు. సింహాద్రిపురం ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లాంఛనంగా ప్రారంభించారు. బీసీ కాలనీలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి పెన్షన్లను పంపిణీ చేశారు. బీడీ కాలనీలో మారెడ్డి జోగిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీధర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** పట్టణ పరిధిలోని ప్రకాష్‌నగర్, రాణివనం, సుందరయ్య నగర్ కాలనీలో నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమానికి జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి మధుసూదన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య, ఆర్వో గంగిరెడ్డి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని తహశీల్దార్ సౌజన్య లక్ష్మి పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **చక్రాయపేట :** రాష్ట్రంలో పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ మండలంలో టిడిపి మండల ఇన్‌ఛార్జి మహేశ్వర్‌రెడ్డి, సురభి గ్రామ ఉప సర్పంచ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో చేపట్టారు. చక్రాయపేట గ్రామపంచాయతీలో కర్నాటి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మారేళ్ళమడక గ్రామ పంచాయతీలో మాజీ సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి భాస్కర్ ఆధ్వర్యంలో.. కుమార్‌కాల్వ గ్రామంలో ఎద్దుల చంద్ర, కొండవాండ్ల పల్లెలో పట్టేమ్ అశోక్ కుమార్, ఎర్ర బొమ్మనపల్లె పంచాయతీలోని సిద్ధారెడ్డిగారి పల్లెలో లోమడ భాస్కర్‌రెడ్డి, చిన్న మురయ్య గారిపల్లెలో రామచంద్రారెడ్డి పంపిణీ చేశారు. ప్రతి గ్రామపంచాయతీలో టిడిపి కార్యకర్తల ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ చేశారు. **ముద్దనూరు :** మండల కేంద్రంలోని ఎస్సీ గిరి కాలనీలో ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి, మాదన్నగారిపల్లె గ్రామ పంచాయతీలో జమ్మలమడుగు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, ఎంపిడిఒ చంద్రమౌళీశ్వర్, కూటమి మండల నాయకులు డాక్టర్ మధుసూదన రెడ్డి, యువ నాయకులు గుణవంత రెడ్డి, మండల అధ్యక్షులు శివరామి రెడ్డి, సురేంద్రనాద్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ వరద కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IIIrd Addl.JUNIOR CIVIL JUDGE : KADAPA

O.S.No. 527/2022

1. Smt. Syed Rajiya Begum W/o S.Jaffer Sab age 50 years.
2. S.Akbar Basha, S/o Jaffer Sab age 35 years
3. S.Khaja Hussian, S/o Jaffer Sab age 33 years
4. S.Arif, S/o Jaffer Sab age 32 years
5. S.Peerulla, S/o Jaffer Sab age 30 years

All are residing at D.No.10/110-1, Bellary Road, Kadapa. **...Plaintiffs**

Vs

1. B.M.Abdul, Rasheed, S/o B.M.Yusuf, age 60 years, D.No.11/382, Peerusaheb Street, Kadapa.
2. V.Rama Subba Reddy, S/o Obula Reddy, age 50 years, D.No.14/571,Nakkash, Kadapa.

...Defendants No.1&2


NOTICE

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా Plaintiffs అందరు కలిసి Defendants పైన దావా దాఖలు చేసియున్నారు పై దావా యందు Defendant No.1 అయిన మీరు రాజశ్రీ కోర్టునందు వాయిదా వున్న తేది 10.07.2024 హాజరు అయి ఏమైనా అభ్యంతరములు వున్న తెలుపుకోవలసినది, లేని యడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.

కె.మస్తానయ్య, B.Com.,B.L.,
వాది తరపున వకీలు

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం



ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు–2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ–మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్–522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

క్షయ వ్యాధి నివారణకు టీకా

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద రంగాపురం గ్రామంలో క్షయ వ్యాధి నివారణకు టీకాలను పంపిణీ చేశారు. సోమవారం ఉదయం పెద్ద రంగాపురం సచివాలయం ఏఎన్ఎం ఎల్.ప్రశాంతి, ఆశా వర్కర్ పద్మావతి క్షయ వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం బిసిజి టీకాలను అక్కడున్నవారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద రంగాపురం గ్రామంలో ఎవరికి అనారోగ్య సమస్యలు ఉన్నా తమకు సమాచారమిస్తే వారి ఇళ్ల వద్దకు వెళ్లి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

డయేరియా నివారణకు కృషి చేయాలి

ప్రజాశక్తి - చాపాడు

డయేరియా నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ సూచించారు. సోమవారం అన్నవరం గ్రామంలో డయేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 1 నుండి ఆగష్టు 31వరకు జరిగే స్టాప్ డయేరియా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా 0–5ఏళ్లలోపు చిన్నారులు డయేరియా (అతిసారవ్యాధి)కు గురికాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలన్నారు. వాంతులు, విరేచనాలు అయిన వెంటనే స్థానిక వైద్య సిబ్బందిని సంప్రదించి తగిన మందులు తీసుకోవాలన్నారు. అన్ని అంగన్వాడీ, విలేజ్ హెల్త్ క్లీనిక్‌ల్లో ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి శృతి, ఎఎన్ఎం గ్రేసమ్మ, ఆశ కార్యకర్తలు మాధవి, ప్రజలు పాల్గొన్నారు.

ముద్దనూరు : డయేరియా నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కరిష్మా సిబ్బందికి సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం కరిష్మా ఆధ్వర్యంలో డయేరియా నివారణపై ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ శోభాకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, ఫార్మసిస్ట్ జగదీష్, పద్మావతి, లక్ష్మిదేవి, తేజ, రాజమ్మ, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని 5వ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి అన్నారు. అతిసార నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా సోమవారం 'స్టాప్ డయేరియా కాంపెయిన్'ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి శివప్రసాదరెడ్డి, సిఒ సుబ్బారెడ్డి, ఎఎన్‌యం మల్లీశ్వరమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

వైద్య వృత్తి పవిత్రమైంది

ప్రజాశక్తి - చాపాడు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులుగా పనిచేస్తున్న డాక్టర్ జి.రాజేష్‌కుమార్, డాక్టర్ బి.శ్రీవాణిని జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం సిబ్బంది పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య మాట్లాడుతూ డాక్టర్లు దేవునితో సమానమన్నారు. అమ్మ కడుపులో ఉన్నప్పుడు ప్రాణం పోసేవాడు దేవుడు అయితే ఆ ప్రాణం పోకుండా పునర్జన్మను ప్రసాధించేవారే డాక్టర్లు అని కొనియాడారు. సొంత వారే చేయి అందించని వేళ అన్ని తామే అయి వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మన కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యులందరికి శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ బాబురెడ్డి, సరస్వతీ, ఫార్మసీ అధికారి సుభాషిణి, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతి, యుడిసి లోకేష్, స్టాఫ్‌నర్స్ సావిత్రి, సిబ్బంది నరేష్, కళావతి పాల్గొన్నారు.

వైద్యులను సన్మానించిన తులసిరెడ్డి

వేంపల్లె : ఆరోగ్యమే మహా భాగ్యమని, అలాంటి ఆరోగ్యాన్ని కాపాడేది వైద్యులని, అందుకే వారు భగవంతునితో సమానమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ ప్రముఖ వైద్యులు, మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, డాక్టర్ వైద్యనాథ్, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ సుబ్బారెడ్డిని తులసిరెడ్డితోపాటు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. అలాగే 20 సూత్రాల పథకం అమలు దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు డాక్టర్ తులసిరెడ్డిని శాలువతో సత్కరించారు. పోస్టల్ డే సందర్భంగా పోస్టుమాన్ ఆవుల వెంకటయ్య, శివయ్యను కూడా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఉత్తన్న, రాజా, రామకృష్ణ, బద్రి, రాఘవయ్య, వెంకటేష్, శివ, బాలం సుబ్బరాయుడు, వేమయ్య, వినయ్, మహబూబ్ బాషా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వైద్యులకు సిబ్బంది శుభాకాంక్షలు

ముద్దనూరు : డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కరిష్మా ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిహెచ్‌సి సిబ్బంది డాక్టర్ కరిష్మాకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT KADAPA

I.P No. 14/2024

Kodidela Nayab Rasool, S/o. Kodidela Subhan Sab, aged 36 years, presently no occupation, resident of Door No.1/559, Rajiv Gandhi Nagar, Nagarajupeta, Kadapa City, YSR District - 516001. **...Petitioner**

Vs

1.) Global Medical Agency, Proprietor : S. Mohammed Sikander Occ: Business, aged 45 about D.No. 16/122, Tirumalanayunipeta, Near Vedurla Bazaar, Proddatur, Kadapa, YSR District- Phone No.8309340837, 7396320298.
2.) Sri Venkateswara Galaxy Medical Distributors Private Limited, Properitor : Business, D.No. 22-2-152, MKt/G1, Ground Floor, Mitta Towers, Bhupal Housing Colony, Tirupathi – 517507
3.) Prudhvi Pharmaceuticals Pvt.Ltd, Proprietor : Business, Door No 5-81/2, 1st floor, Devinenivari Street, Near Panchayathi Office, Gollapudi, Vijayawada – 521225, Phone No. 08676 - 2410131, 08676- 2410132
4.) Sree Triveni Medical Agencies, Proprietor : Prakash, Business, aged about 40 years D.No.18/330 Yerraguntla Road, Near Interna tional Function Hall, Proddatur. Phone No.9030600343.
5.) Arunachal Medical Agency, Properitor : Beside Sri Lakshmi Narayana Temple, B.K.M Street, Kadapa
6.) Sri Sai Balaji Medical & Surgical Agencies, Proprietor : Murali, Business, Door No. 18/468, B.K.M Street, Opp. Sri Lakshmi Narayana Temple, Kadapa.
7.) Prabhakar Medical Agency, Proprietor : Manoj, Occ: Business, Door No.18/501, 18/502, B.K.M Street, Kadapa, Phone No.8328121204, 9885446361
8.) Sri Keerthi Medical Agencies, Proprietor : Suresh, Occ: Business, Door No.18/498 B.K.M Street of Meena complex, Vera swami mandi street, kadapa city.
9.) A. Maheswara Reddy, Business, aged about 43 years, resident of D.No. Flat No. 307, Balaji Nagar, Near S.V Degree College, Keerthi Enclave Apartment, Kadapa, YSR District, Phone No.9494085077
10.) Siva Kumar, Occ : Business, aged about 38 years, resident of Ravindra Nagar, Near S.S. Nekatin School, Kadapa, YSR District. Phone No.9885221521
11.) Bajaj Finserv, Address :42/112,113,114, 2nd floor, Sai Arcade, NGO Colony Main Road, Kadapa-516002.
12.) Bajaj Finserv, Address :42/112,113,114, 2nd floor, Sai Arcade, NGO Colony Main Road, Kadapa-516002.
13.) RBL Bank Limited Credit Card, Address: One World Centre, Tower 2B, 6th Floor, 841, Senapati Bapat Marg, Lower Parvel (W) Mumbai-400013
14.)Axis Bank Address : Door No.5/527, 1st Floor, Trunk Road, Opp: I Town Police Station, Kadapa-516001.
15.) State Bank of India, Address : Main Branch, Seven Roads Circle, Kadapa-516001
16.)HDFC Bank, Address : 1/725, 1st floor, Yerramukkapalli Circle, Kadapa-516003.
17.)Bandi Babu, Address: Nabikota Ramalayam Temple, Opp, Panchayth Office, Kadapa, YSR District. Phone No.8309056346
18.)N. Siva Kumar, Occ: Daily Financer, Address : ITI Rayachoti Road, Opp. Gangabavani School, Reddy Tea House Food Court, Kadapa, YSR District. Phone No. 9493272170
19.) Siva, Occ: Daily Financer, Address : Nabi kota Street, K.K Bakery, Ravindra Nagar, Kagithala Penta, Kadapa, YSR District. Phone No. 8919494309
20.)M. Nagaraju, Occ:Financer, Address : Near old Murali theatre, ASR Tiffen Centre, Nagarajupeta, Kadapa, YSR District. Phone No.9160051915
21)L. Raja, Nabi kota Street, K.K Bakery, Ravindra Nagar, Kagithala Penta, Kadapa, YSR District.
22)V. Vasu, Father's name not known, Occ: Daily Finance, Address: Not known. Phone No.6382933492
23)Raja Kumar, Occ: Daily Finance, Nabi kota Street, K.K Bakery, Ravindra Nagar, Kagithala Penta, Kadapa, YSR District. Phone No. 9502232225
24)Bala Krishna, Occ: Finance, Address Nabi kota Street, K.K Bakery, Ravindra Nagar, Kagithala Penta, Kadapa, YSR District. Phone No. 7780156172
25)V. Reddy, Occ: Finance Nabi kota Street, K.K Bakery, Ravindra Nagar, Kagithala Penta, Kadapa, YSR District. Phone No. 8328440290
26) David, Occ: finance, Address ITI Circle, Near Mother Theresa Lab Opp. Raju Hospital, Kadapa. Phone No.9989618384
27) Jamaluddin, Occ. Business, Address : Jamal Camera Shop point, Beside Pawan Medical Emporium, Near NTR Circle, Kadapa, YSR District, Phone No. 9515521354
28)Kulayappa Occ: Business, Near Old 1 town Police Station, Kadapa, YSR District. Phone No.9959453435
29) K. Dastagiri, Occ: Business, Door No.1/614, Rajiv Gandhi Nagar, Nagarajupeta, Kadapa, YSR District. Phone No.9849248669
30)Vella Gangi Reddy F/o Vella Ramakrishna Reddy, Occ: Business, Address: Opp. King Palace backside of Q&Q Super Market, Kagithala penta, Kadapa.
31)G. Emam Kasim, Occ; Business, aged about years, Soutpalli road, Near Akka Devathalu Temple, Kadapa, YSR District, Phone No. 9951710312
32) D. Subhan, Address: Backside of Makka Masjid, Kagitalapenta, Kadapa, Phone No.9059994075
33)Sri Sai Srinivasa Medical Agencies, Door No/ 43/163, Prakash Nagar, Kadapa, -516004, Phone No. 6301436256
34) Syed Nymath S/o Syed Abdul Gafoor (late) Occ: Business, aged about 36 years, Door No.10/437, Bellam mandi Street, near International Functional Hall, Kadapa. Phone No.9885492143. **...Respondents**

GENERAL NOTICE

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై తెల్పిన పిటిషనరు తనను ఇన్‌సాల్వెన్సిగా డిక్లేర్ చేయమని పై తెలిపిన రాజశ్రీ కోర్టు వారి మొదట దాఖలు చేసిన ఐపి లో పై తెలిపిన రెస్పాడెంట్స్ గాని మరియు ఇతరులైనగాని తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయుటకు ఆక్షేపనలున్న యెడల స్వయంగా కాని లేదా 3/7/2024 ఉదయం 10.30 గంటలకు హాజరై రాజశ్రీ కోర్టు వారికి తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షముగా తీర్మాణించబడును.

//By Order of the Court//
SHAIK ARIF
Advocate, KADAPA.